జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 10 జూలై 2025 పేజీలు : 10

## ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం

గ్రామాల్లో కలియతిరిగి సమస్యలు తెలుసుకున్నా ఎమ్మెల్యే

వనమహోత్సవములో మొక్కలు నాటిన ఎమ్మెల్యే





# ఎంపీటీసీ స్థానాల పునర్విభజన

### మండలానికి 5 తగ్గకుండా

### నేటి వరకు అభ్యంతరాలు స్వీకరణ



నల్లగొండ

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి మండలంలో 5 ఎంపీటీసీ స్థానాలకు తగ్గకుండా పునర్వ్యవస్థీకరించి అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో ముసాయిదా జాబితా ప్రకటించారు. వాటిపై మంగళవారం అభ్యంతరాలను స్వీకరించారు. బుధవారం కూడా స్వీకరించనున్నారు. వచ్చిన అభ్యంతరాలను 10, 11 తేదీల్లో పరిష్కరిస్తారు. ఆ తరువాత అవసరమైన మార్పులు, చేర్పులతో 12వ తేదీన తుది ఎంపీటీసీ నియోజకవర్గాల జాబితాను ప్రకటిస్తారు. ఎంపీటీసీ స్థానాల పునర్విభజన ముసాయిదాను జిల్లా యంత్రాంగం ప్రకటించింది. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లాలో మారనున్న ఎంపీటీసీ స్థానాల ముసాయిదా జాబితాను ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో నోటీసు బోర్డులో పెట్టింది. ప్రతి మండలంలో ఐదుకు తగ్గకుండా ఎంసీటీసీ స్థానాలు ఉండేలా ముసాయిదా సిద్ధం చేశారు. దీంతో నల్లగొండ జిల్లాలో ఐదు మండలాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి.

## భూభారతిలో వచ్చిన దరఖాస్తులను మూడు భాగాలుగా విభజించి పరిష్కరించాలి




:ఇలా త్రిపాఠి

రేషన్ కార్డు దరఖాస్తు వివరాలు ఆర్ ఐ లాగిన్ లో పెట్టాలి

జిల్లా పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్ల మంజూరు

ఎరువులను ఆన్లైన్ అమ్మాలి

ఎరువులు అధిక ధరలు అమ్మితే కఠిన చర్యలు

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ను రద్దు చేయాలి




కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు రకాల లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు సిఐటీయు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కనక దుర్గ సెంటర్ లో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు.

# కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిల పక్షం రాస్తారోకో

**దామరచర్ల, జూలై 09,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వాలకార్మిక కక్షక ప్రజా వ్యతిరేకవిధానాలను నిరసిస్తూ బుధవారందామరచర్ల మండల కేంద్రంలో నార్కెట్ పల్లి– అద్దంకి రహదారిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో కార్మిక లోకం పెద్ద ఎత్తున తరలివచ్చి సార్వత్రిక సమ్మె కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు వినోద్ నాయక్, ఉదయ్ కుమార్, ఎర్ర నాయక్,దయానందం లు సంయుక్తంగా మాట్లా డుతూ దేశంలో 11 సంవ త్సరాల బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని బ్రిటిష్ ప్రభుత్వం కాలం ముందే సాధించుకున్న కార్మిక 29 హక్కులను రద్దుచేసి నేడు మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలు మారుస్తున్నారన్నారు. దీనివలన దేశంలో కార్మిక కర్షక ప్రజానికం ఎనిమిది గంటల పని దినం నుండి 12 గంటల పని దినంగా మారుస్తూ చట్టం తీసుకు రావడ జరుగుతుందన్నా రు.అదేవిధంగా లక్షల కోట్ల రూపాయలుఆదాయాన్నిచ్చే ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్ శక్తులకు చాలా చౌకగా ధారాధత్తం చేస్తున్నారన్నారు. రైతుల విషయంలో తీసుకొచ్చిన నల్ల చట్టం వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు అందే పరిస్థితి లేదని విపరీతంగా ధరలు పెరుగుతూ ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ప్రభుత్వం బడ్జెట్ తగినంత స్థాయిలో కేటాయించడం లేదన్నారు.



వ్యవసాయ కార్మికు కూలీలకు ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తా ఉంది కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని సుప్రీంకోర్టు చెప్పిన విధంగా కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినం కల్పించి రోజుకు 600 రూపాయలు కూలీలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మిక కర్షక ప్రజానీకానికి సమీకరించి సమరశీల ఉద్యమాలునిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపా నాయక్ కోటిరెడ్డి,మట్టారెడ్డి, ఖాజా ఎస్కే సుభానిఫ్, వీరన్న, విజయ్,మహేశ్వరి, శాంతి జహీర్ పాషా సైదులు సోవమ్మ,ఇందిరా, చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రాంగ్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు: కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్

**కోదాడ టౌన్, జూలై 9 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని విజయవాడ రోడ్లో జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు వద్ద ద్విచక్ర వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. హెల్మెట్లు లేకుండా వాహన నడపడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ఒక వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలిపారు. అదే విధంగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరంగా




కఠినంగా ఉంటామన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఎత్తి పరిస్థితిలో రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దనితెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ రామారావు, సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న ఒగ్గు క్రిస్టాఫర్

విశ్వవిద్యాలయం అధ్యాపకుల నుండి పట్టా అందుకుంటున్న ఒగ్గు క్రిస్టఫర్

**అలేరు, జూలై 9(ప్రజా జ్యోతి):**అలేరు పట్టణానికి చెందిన ఒగ్గు క్రిస్టాఫర్ ఏ టి బి టి విశ్వవిద్యాలయం నుండి "ప్రార్థన" అంశంలో పీహెచ్డీ పూర్తి చేసి గౌరవప్రదమైన డాక్టరేట్ పొందారు. మంగళవారం విజయవాడలోని ఏ టి బి టి యూనివర్సిటీ బ్రాంచ్లో జరిగిన గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్లో డా. వెల్పుల అబ్రాహం ఆర్చ్ బిషప్, డైరెక్టర్ డా. సుంచు ప్రకాష్, బిషప్ రిజిస్ట్రార్ లు క్రిస్టాఫర్కు పీహెచ్డీ పట్టాను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రిస్టాఫర్ విశ్వవిద్యాలయం స్టాఫ్కు, తనకు మద్దతుగా నిలిచిన గురువులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రార్థన శాస్త్రంలో పరిశోధన చేసి పీహెచ్డీ



అందుకోవడం ద్వారా అలేరు ప్రాంతానికి గౌరవం తీసుకువచ్చిన క్రిస్టాఫర్ను పలువురు అభినందించారు.

## సాయి మందిరంలో మొదలైన గురు పౌర్ణమి ఉత్సవాలు



**కోదాడ రూరల్ జూలై 9 (ప్రజా జ్యోతి)** నేడు గురుపౌర్ణమి వేడుక కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం శ్రీ సాయి మందిరంలో గురుపౌర్ణమి ఉత్సవాలు బుధవారం నాడు ప్రారంభమైనాయి అని దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ మాట్లాడుతూ దేవాలయంలో గణపతి హెూమం, లక్ష్మీ గణపతి హెూమం, షిరిడి సాయి మూలమంత్ర హెూమం తో పాటు ప్రత్యేక పూజలు అర్చకులు సాయి శర్మ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, ఏదులపురం శ్రీనివాసరావు, శరబయ్య, పూర్ణయ్య, సుందర్ రావు, ముంద్రా రమేష్, నలపాటి ఆదినారాయణ, విశ్వేశ్వరరావు, సుధాకర్, రామారావు, ఈదర వెంకటేశ్వరరావు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణం కొరకు లక్ష రూపాయల విరాళం.



**పెన్ పహాడ్ మండలం జూలై 9 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గమ్మ దేవాలయ నిర్మాణం కొరకు అంజనపల్లి జానయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె శైలజ వారి తల్లి అంజనపల్లి పిచ్చమ్మ చేతుల మీదుగా లక్ష రూపాయల విరాళం నగదు రూపంలో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భలే చౌక బేరం... సగానికి కార్లు...

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో పాత పెట్రోల్, డీజిల్ వాహనాలపై ప్రభుత్వం పెట్టిన ఆంక్షల వల్ల సెకండ్ హ్యాండ్ కార్ల ధరలు భారీగా పడిపోయాయి. గత కొద్ది రోజుల్లో పాత కార్ల ధరలు 40 నుండి 50 శాతం వరకు తగ్గాయి. ఢిల్లీ ప్రభుత్వ నియమాలు, కోర్టు ఆదేశాల కారణంగా పాత వాహనాల అమ్మకాలపై చాలా ప్రభావం పడిందని అక్కడి వ్యాపారులు అంటున్నారు. రాజధానిలో సుమారు 60 లక్షల పాత వాహనాలు ఈ ఆంక్షల వల్ల తీవ్రంగా ప్రభావితం అయ్యాయని చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అనే పరిశ్రమ సంఘం పేర్కొంది. ఢిల్లీలో జూలై 1 నుంచి పాత వాహనాలపై నిషేధం అమల్లోకి రావాలి. అయితే, ఎయిర్ క్వాలిటీ మేనేజ్?మెంట్ కమిషన్, పర్యావరణ మంత్రి ఇచ్చిన లేఖ తర్వాత ఈ నిషేధాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది.

# ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

**పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి కి ఇబ్బంది కలగకుండా తక్షణమే తాగునీటి వాటర్ ట్యాంకు కు కనెక్షన్ ఇప్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ జులై 09(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ మండలం, ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి కి ఇబ్బంది కలగకుండా తక్షణమే తాగునీటి వాటర్ ట్యాంకు కు కనెక్షన్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో తాగునీటికి ఇబ్బంది ఉందని తెలిసి కలెక్టర్ తాగునీటి సమస్యపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఇన్చార్జి హెడ్మాస్టర్ సైదిరెడ్డి తగు నీటి సమస్యను జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ గతంలో ఉన్న మోటర్ పనిచేయడం లేదని, వేసవి సెలవుల్లో వాటర్ ట్యాప్ లు తీసుకెళ్లిపోయారని తెలుపగా, తక్షణమే మోటారుతో వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కుళాయిలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొమ్మిది, పదవ తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి మాథెమాటిక్స్ లో వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఎంఈఓ అరుంధతి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.


# భూభారతిలో వచ్చిన దరఖాస్తులను మూడు భాగాలుగా విభజించి పరిష్కరించాలి

**రేషన్ కార్డు దరఖాస్తు వివరాలు ఆర్ ఐ లాగిన్ లో పెట్టాలి**

**జిల్లా పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్ల మంజూరు**

**ఎరువులను ఆన్లైన్ అమ్మాలి**

**ఎరువులు అధిక ధరలు అమ్మితే కఠిన చర్యలు**




**నార్కట్ పల్లి జూలై 09(ప్రజా జ్యోతి)బీ** భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను మూడు రకాలుగా విభజించుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం నాడు నార్కట్పల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భూభారతి చట్టంలో వచ్చిన దరఖాస్తులను,సాదా బైనామాలు, తిరస్కరణకు గురైనవి దరఖాస్తులు మూడు భాగాలుగా విభజించుకొని ప్రతిరోజు వివరాలు స్ప్రెడ్ షీట్లో పంపించాలని అధికారులను ఆదేశించారు.నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆర్ఐ లాగిన్ లో పరిశీలించి రేషన్ కార్డులపై తహసిల్దార్ కార్యాలయంలో తీసుకున్న చర్యల ను పరిశీలించారు.దరఖాస్తుల పరిశీలన పరిష్కారం పై పకు సూచనలు తీసుకోవాలని మీసేవ ఆపరేటర్ ను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు నాలుగు తరగతి గదులకు మరమ్మతులు అవసరమని గుర్తించి వాటిని ఆధునీకరించాలని బాలురు బాలికలకు మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.తదనంతరం రైతు మిత్ర ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి అన్ని రకాల ఎరువులను ఆన్లైన్లోనే అమ్మాలని ఆఫ్ లైన్ లో అమ్మవద్దని యాజమాని ఆదేశించారు. ఎరువుల గోడన్ తనిఖీ చేసి ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఎరువులు అమ్మాలని లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ డిఈఓ బిక్షపతి,డిఎస్ఓ వెంకటేశం,మత్స్య శాఖ ఏడి చరిత, నార్కట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్,ఆర్ ఐ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి.



**మోతె జూలై 9 ( ప్రజా జ్యోతి ):**బుధవారం మోతె మండల కేంద్రం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ ఢీకొట్టడంతో ఎలిమెంట్ లేకపోవడం వలన తలకు బలమైన గాయం తగిలి యువకుడు మృతి చెందాడు. ఖమ్మం నుండి సూర్యాపేట వైపు వెళు న్న ఖమ్మం జిల్లా దకొణిజర్ల వాస్తవ్యులు బుర్రివర్ధన్ బాబు వయసు 22 కొణిజర్ల నుండి పల్సర్ బండి పై సూర్యాపేట వైపు అతివేగంగా వెళ్తుండగా మోతె సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రగాయాలు అయినాయి.అందులో ఒకరిని వేరే వాహనం లో సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించాక మృతి చెందాడు అని మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి తెలిపారు.

## లేబర్ కోడ్ల రద్దు చేయకపోతే మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదు: బోలగాని జయరాములు

**ఆలేరు పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు**




**ఆలేరు, జూలై 9(ప్రజా జ్యోతి):** నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆలేరు పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పాల్ కేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ప్రదర్శనలో మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా 4 లేబర్ కోడ్లు తీసుకువచ్చింది. ఇది కార్మికులను బానిసలుగా మార్చే కుట్రగా భావించాలి. మోడీ ప్రభుత్వం కార్మిక సంఘాల హక్కులు, సమ్మె హక్కులను హరించేందుకు యత్నిస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, ఐఎన్టీయూసీ జిల్లా కన్వీనర్ ఆలేటి అనిల్, ఐఎఫ్టీయూ అధ్యక్షులు పద్మ సుదర్శన్, సీఐటీయూ నాయకులు మోరిగాడి రమేష్, ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. వీరంతా మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ కార్మిక, కర్షక వర్గాల వ్యతిరేక విధానాలతో దేశాన్ని అధోగతికి నెట్టి, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే పాలన సాగిస్తున్నారు అన్నారు. ఇతర ముఖ్య నాయకులలో ఎంఏ ఇక్బాల్, దూపటి వెంకటేష్, మామిడాల సోమయ్య, వడ్డేమాన్ బాలరాజు, పల్లె శీను, మొరిగాడి చంద్రశేఖర్, బొమ్మకంటి బాలరాజు, మామిడాల బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది పేదలకు వరం

**: నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి.**



**నిడమనూరు, జూలై 09(ప్రజాజ్యోతి)** :సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిదని నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి అన్నారు. త్రిపురారం మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు మంకెన చిన్నకోటిరెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 38మంది లబ్ధిదారులకు రూ. 91లక్ష5500/- చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం భారీన పడి ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న పేదలు అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతో, సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, వెంకట చారి, జంగిలి శ్రీనివాస్, జిల్లా రైతు సమన్వయ సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బైరం కృష్ణ, అనుముల శ్యామ్ సుందర్ రెడ్డి, నగిరి శ్రీనివాస్, కలకొండ వెంకటేశ్వర్లు, బెజ్జికల్ రెడ్డి, గోపు కోటిరెడ్డి, అడ్వకేట్ జార్జి రవి, మహేందర్ రెడ్డి, ఖాసీం, సైదులు, తదితర నాయకులు, వివిధ గ్రామాల లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ను రద్దు చేయాలి

:తుమ్మల వీరారెడ్డి

చిట్యాల పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి

**చిట్యాల జూలై 09(ప్రజా జ్యోతి)బీ** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు రకాల లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు సిఐటీయు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కనక దుర్గ సెంటర్ లో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు.కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా 26000/-రూపాయల వేతనం ప్రతి కార్మికుడికి ఇవ్వాలని కోరారు.ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా పన్నెండు గంటల పని దినాలు తీసుకురావడం అంటే యాజమాన్యాలకు, పెట్టుబడి దారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం లో మోడీ బాటలోనే రేవంత్ రెడ్డి సర్కారు ప్రయాణం చేస్తున్నదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం నాయకులు ఐతరాజు నర్సింహ,అరూరి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి





మల్లం మహేష్,అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు దాడి అరుణ, పైళ్ల పద్మ, ఆశా వర్కర్లు సంఘం నాయకులు జయమ్మ,మంకాల పద్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి, రుద్రవరం నర్సింహ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మంకాల బాలమ్మ, లింగయ్య, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏళ్ల మారయ్య, కల్లూరి నారాయణ రెడ్డి, లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అజీజ్,ఐడియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పబ్బు స్వామి, నాగయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వడ్డేపల్లి శంకర్, సుక్క నర్సింహ, హమాలీ సంఘం నాయకులు దూడెల యాదయ్య, మల్లేశం,వి ఓ ఏ ల సంఘ నాయకులు లక్ష్మి ,ది క్లాత్ అండ్ రెడిమేడ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోహన్ రెడ్డి, అజీజ్, ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిరాల స్వామి,బద్దుల రమేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఏబీవీపీ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం ఘనంగా నిర్వహణ

వివేకానంద విగ్రహం వద్ద జండా ఎగరవేస్తున్న ఏబీవీపీ నాయకులు

**ఆలేరు, జూలై 9(ప్రజా జ్యోతి):** 77వ జాతీయ విద్యార్థి దినోత్సవ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలేరు శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వివేకానంద విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి దీపక్ చారి మాట్లాడుతూ, ప్రపంచంలో విద్యార్థుల కోసం జాతీయవాద దృక్పథంతో పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ. జులై 9, 1949న ఢిల్లీలో నలుగురు విద్యార్థులు, ఓ ప్రొఫెసర్‌తో ప్రారంభమైన ఈ సంఘం ప్రస్తుతం 56 లక్షల సభ్యత్వంతో దేశవ్యాప్తంగా సేవలు అందిస్తోంది అని తెలిపారు. దేశంలో విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పని చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో నా రక్తం, నా తెలంగాణ అనే నినాదంతో ఏబీవీపీ 20 వేల రక్త యూనిట్లు అందించి ఉద్యమానికి ఊపిరి పోసిందని,



తెలంగాణ రణభేరి కార్యక్రమం ద్వారా విద్యార్థులను రాష్ట్ర ఆవశ్యకతపై చైతన్యవంతం చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ కార్యకర్తలు చిరిగే శ్రీనివాసు, మైదం భాస్కర్, పేరేపు ఆనంద్, కన్వీనర్ బల్ల హరీష్, నగర వాయిస్ ప్రతినిధులు ఓర్సు శ్రావణ్, యుగేందర్, అభినవ్, ఓర్సు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కిసాన్ బజార్ ఏర్పాటుకు భూమి నీ పరిశీలించిన జిల్లా కలెక్టర్

: ఇలా త్రిపాఠి

**చిట్యాల జూలై 09(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణంలో జిల్లా కలెక్టర్ మండల పరిధిలో రైతులు పండించిన ఆర్గానిక్ కూరగాయల మార్కెటింగ్ చేయడానికి రైతు కిసాన్ బజార్ ఏర్పాటు చేయుట కొరకు చిట్యాల గ్రామ శివారులోని లాయర్ శోభన్ బాబు పొలం దగ్గర్లో సర్వేనెంబర్ 471 గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోక్ రెడ్డి, చిట్యాల తహసిల్దార్ జి కృష్ణ నాయక్, ఆర్ఐ అమర్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వీబీజీ ఫౌండర్ రాజు గుప్తా జన్మదిన వేడుకలు



రోగులకు బ్రెడ్ అందజేస్తున్న సభ్యులు

**ఆలేరు, జూలై 9(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వాసవి బిజినెస్ గ్రూప్ ( వి బి జి) స్థాపకులు మడిపడిగె రాజు గుప్తా 50వ జన్మదినోత్సవాన్ని యాదాద్రి జిల్లా వీబీజీ కమిటీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో యాదాద్రి జిల్లా వీబీజీ కన్వీనర్ సముద్రాల ఐడియా శ్రీనివాస్, సభ్యులు కస్తూరి వెంకటేష్, సముద్రాల రవి, బెలదే కాశీనాథ్, జిల్లాల శీను తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మిక కర్షక అఖిలపక్షం రైతు సమ్మె

కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వం



**మునుగోడు : జూలై 09, (ప్రజా జ్యోతి )న్యూస్....** మునుగోడుమండల కేంద్రంలోని ఏఐటీయూ సి ఆధ్వర్యంలో కార్మికులు భారీ ర్యాలీ తీసి మునుగోడు అంబేద్కర్ సెంటర్లో సమ్మె ని ఉద్దేశించి.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురుజ రామచంద్రం ముఖ్య అతిథిగాపాల్గొని వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని బిజెపి నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చినంక తన ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందనంగా తనకు ఏమీ చేయాలనిపిస్తే అట్టి చట్టాలను సాధారణ ప్రజలకు అనుకూలంగా లేనివిషయాలు పూర్తిగా అమలు చేస్తూ సాధారణ ప్రజలకు నష్టం చేస్తూ ఆదాని అంబానీలకు కార్పొరేట్ శక్తులకు ఎర్ర కార్పెట్ వరుస్తూ స్వాగతం పలుకుతున్నారు అందుకని రాబోవు రోజుల్లో కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కేంద్ర ప్రభుత్వానికి తగినగుణపాఠం చెప్పాలని వారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోలుగురు నరసింహ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని ఉపాధి హామీలు పనిచేసే చోట అన్ని వసతులు కల్పించాలని చేసిన పనికి వెంటనే బిల్లులు చెల్లించాలని వారు అన్నారు ఈ ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,దళిత కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ గోస్కొండ లింగయ్య,ఏఐటీయూసీ అధ్యక్షుడు దుబ్బ వెంకన్న, కార్యదర్శి బెల్లం శివయ్య, కార్మిక సంఘం నాయకులు మాలాద్రి, భీమనపల్లి స్వామి, మిల్లు అమాలి కార్మికులు ధామ కాసిం, గౌరె ముత్తయ్య, చందా పాక యాదయ్య, బొల్లం రాములు , ఏఐటీయూసీ పందుల చిన్న నరసింహ, గోలి హుస్సేన్, సెంట్రింగ్ మేస్త్రిర్లు, బజారు అమాలి మేస్త్రి చిరంజీవి, తదితరులుపాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా కళాజాతతో సందేశం

కళాజాత నిర్వహిస్తున్న కళాకారులు



**ఆలేరు, జూలై 9(ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా బుధవారం ఆలేరు పట్టణంలోని పోచమ్మ గుడి వద్ద తెలంగాణ సాంస్కృతిక సారధి, యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అడిషనల్ కలెక్టర్ సూచనలతో నిర్వహించబడింది. కళాకారులు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల విశేషాలను నాటక రూపంలో ప్రజలకు అవగాహన కలిగించేలా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాలు అమలు చేస్తోంది. మహిళా సంఘాలు ఇంకా ఏర్పడని చోట్ల సంఘాలు ఏర్పరచి, సభ్యులను బ్యాంకుల ద్వారా రుణాల పథకాలకు చేర్చాలి. ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణం జరగలేని కుటుంబాలకు సంఘం తరఫున సహాయరూపంలో రుణాలు అందించాలని సూచించారు. బ్యాంకుల రుణాలను సరైన రీతిలో వినియోగించి, చిన్న వ్యాపారాలు నిర్వహించడం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. కొత్త మహిళా సంఘాల ఏర్పాటుపై కూడా ఆయన దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జగన్, వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ల ఆధ్వర్యంలో టౌన్ లెవల్ ఫెడరేషన్ మీటింగ్ నిర్వహించబడింది. ఇందులో పి. సువర్ణ, కమ్యూనిటీ ఆర్గనైజర్ పాల్గొన్నారు.

# జెండాలతో కదం తొక్కిన కార్మికులు

నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ

మోతె మండల కేంద్రంలో కార్మికులు భారీ ర్యాలీ....




**మోతె జులై 09 (ప్రజా జ్యోతి):**కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు అన్నారు.దేశవ్యాప్తగా జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మోతె మండల కేంద్రంలో ని అంబేద్కర్ స్టార్చి నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నేతలు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసుకో వాలన్నారు. గతంలో ఉన్న 29 లేబర్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనం కోసం కార్మికులు బలమైన ఉద్యమాలుచేయాలన్నారు. దేశవ్యాప్త కార్మిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కాపాటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొత్తపెల్లి కృష్ణ, కార్యదర్శి ఒగ్గు సైదులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, జంపాల స్వరాజ్యం, కిన్నర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు, సింగరేణి పల్లి టోల్ నాయకులు మార్పంగు రామానుజన్, తదితరులు పాల్గొన్నారు

# కొలనుపాకలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహణ

శక్తి సంబరాలలో పాల్గొన్న మహిళలు



**ఆలేరు, జూలై 9(ప్రజా జ్యోతి):**ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థాయి నాయకులు భారీగా పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఏపిఎం మీనా మాట్లాడుతూ మహిళల చైతన్యానికి, ఆర్థిక స్వావలంబనకు తోడ్పడడమే ఈ సంబరాల ఉద్దేశం. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించి పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి పథకాలు ప్రారంభించేందుకు సహాయపడుతోంది. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సి సి సరస్వతి, వివోఏ , ఎస్ పి విజయ, రేణుక, లక్ష్మీ, వివో ఏ అధ్యక్షులు అరుణ, సరిత, దేవిలు పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులైన భాను తేజ టీమ్ కళాజాత ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అలాగే, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులు

కేంద్ర పథకాల అమలుకు ఆధార్ తరహా 11 అంకెల కొత్త సంఖ్య



**చింతలపాలెం, జూలై 9 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు విశిష్ట గుర్తింపు కార్డుల నమోదును సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శశాంక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఆధార్ తరహాలో 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడీ) కేటాయించనున్నదని. పీఎం కిసాన్, పంటల బీమా, మౌలిక సదుపాయాల వంటి కేంద్ర పథకాల అమలు కోసం ఈ సంఖ్యను ప్రామాణికంగా ఉపయోగించనున్నారు. కాబట్టి చింతలపాలెం మండలంలోని వ్యవసాయశాఖ కార్యాలయాల్లో రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో మీ సేవ కేంద్రాల ద్వారా కూడా ఈ అవకాశం కల్పించనుంది. భూయాజమాన్య పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్, ఫోన్ నంబర్‌తో మండల వ్యవసాయ అధికారి (ఎమ్ఏవో) లేదా వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో)ను సంప్రదించి నమోదు చేయాలి. ఓటీపీ ధృవీకరణ అనంతరం రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. కాగా దేశంలో ఇప్పటికే 19 రాష్ట్రాలు ఈ ప్రక్రియను పూర్తి చేశాయి. తెలంగాణలో 'అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ' పేరిట త్వరితంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు సంబంధించిన సరైన గణాంకాలు, ధ్రువీకరణ లేని కారణంగా పథకాలు సకాలంలో అందడం లేదని గుర్తించి. దీన్ని పరిష్కరించేందుకు కొత్త గుర్తింపు సంఖ్యను కేంద్రం ప్రవేశపెట్టింది. పీఎం కిసాన్‌లో భవిష్యత్తు సాయాన్ని పొందడానికి ఈ సంఖ్య తప్పనిసరిగా అవసరం అవుతుందని కేంద్రం స్పష్టం చేసింది. ఈ గుర్తింపు సంఖ్యకు రాష్ట్ర పథకాలైన రైతు భరోసా, రుణమాఫీ లాంటి వాటితో ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రిజిస్ట్రీలో నమోదు చేయడం వల్ల చట్టబద్ధ భూయాజమాన్య హక్కులు కలిగేలా మాత్రం కాదు. రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ వివరాలే ప్రామాణికంగా కొనసాగుతాయి. చింతలపాలెం మండలంలోని రైతులు తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి, త్వరితగతిన ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శశాంక్ కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



మండలంలోని ఉమ్మడి గ్రామపంచాయతీ బండ తిమ్మాపురం గ్రామానికి చెందిన బోదాసు వెంకటమ్మ భర్త వెంకటయ్య కి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 39,000 ల రూపాయల చెక్కును బుధవారం సుంకిశాల తాజా మాజీ సర్పంచ్ బాషిపాక రామన్న చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి అందుగుల వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లపు శోభన్ బాబు, బొమ్మ వెంకటయ్య బోదాసు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు

**దేవరకొండ,జులై 09(ప్రజా జ్యోతి)** ఏబీవీపీ 77 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి రాపాక సాయి మాట్లాడుతూ ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయవాదం కోసం పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, దేశంలో జాతీయ భావాలు విద్యార్థుల్లో నింపాలని మరియు అలాగే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థ ఏబీవీపీ అని అన్నారు. జులై 9 1949 ఢిల్లీ యూనివర్సిటీలో కొంతమంది విద్యార్థులు తో ప్రారంభమైన విద్యార్థి సంఘం 56 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతుంది. జాతీయ జెండా కోసం ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని వారు అన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని మరియు అలాగే తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్నీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం



చేసిందని అన్నారు. వివేకానందుని మాట ఏబీవీపీ బాట మన ఉద్దేశంతో విద్యార్థులని సత్ప్రవర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అనిఅన్నారు. స్వామి వివేకానంద అంబేద్కర్ భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తున్న అన్నారు, ఈ దేశం కోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయభావన నింపడానికి ఏబీవీపీ ఉన్నప్పుడు పనిచేస్తుందని అన్నారు, మరొకసారి విద్యార్థులందరికీ 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ గోపీచంద్, నగర జాయింట్ సెక్రెటరీ యలమల హేమ సుందర్, నరేష్, రాకేష్, కావ్య, శ్రావణి, శిరీష, తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు...

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్

కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

నాంపల్లిలో నిరసన, ర్యాలీలు

సిఐటియు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ



**నాంపల్లి,జులై,09(ప్రజాజ్యోతి):**కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ కేంద్రం ముందుకు తెచ్చిందన్నారు. ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీన పరుస్తుందన్నారు. లేబర్ కోడ్ ప్రకారం యాజమాన్యాలు సర్వీస్ కండిషన్స్ మార్చాలనుకుంటే ముందస్తు నోటీసు ద్వారా తెలియజేయాల్సిన అవసరం లేదని పారిశ్రామిక సంబంధాల కోడ్ అమనైతే 300 మంది లోపు పని చేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యదేచ్ఛగా కార్మికులను తొలగించవచ్చని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నదన్నారు. ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రతిఘటించేందుకు సమ్మె పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమ్మె కనువిప్పు కలగాలని వెంటనే కేంద్ర బిజెపి ప్రభుత్వం విధానాలు మార్చుకోవాలని, లేనియెడల తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్తిలింగం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొమ్ము లక్ష్మయ్య, అందుగుల రాములు,ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, లలిత, సునీత, యశోద, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు అబ్బనబోయిన వెంకటయ్య, నాంపల్లి నరేష్, మరియమ్మ, ఎల్లయ్య, లక్ష్మణ్, రవి, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు



**ఆలేరు, జూలై 9(ప్రజా జ్యోతి):**బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోడీ, అమిత్ షా ల ఆధ్వర్యంలో బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొస్తున్న విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, జూలై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆలేరు పట్టణంలో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన, అనంతరం సభ జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోలగాని జయరాములు, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు పద్మశ్రీ సుదర్శన్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఆలేటి అనిల్ లు మాట్లాడుతూ, కార్మికులు, రైతులు పోరాటాలు తీవ్రతరం చేయకపోతే భవిష్యత్తు గల్లంతవుతుంది. మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాలి. కనీస వేతనాన్ని రూ.26,000గా అమలు చేయాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని తక్షణం ఆపాలి. రైతాంగానికి కనీస మద్దతు ధర హామీ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులు, స్వేచ్ఛలు, హక్కులపై దాడులు జరుగుతున్న ఈ కాలంలో కార్మికులు, రైతులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కెమిడి ఉప్పలయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఎం.ఎ. ఇక్బాల్, మామిడాల బాల మల్లేష్, నమిలే అంజిబాబు, బొమ్మకంటి బాలరాజు, ఐలయ్య, చౌడబోయిన కనకయ్య, సిద్దులు, అయిల కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శారీరక మానసిక దృఢత్వానికి

వ్యాయామం తప్పనిసరి

-హుజూర్ నగర్ సీఐ చరమందరాజు



**హుజూర్ నగర్ జూలై 9 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరికి శారీరక మానసిక దృఢత్వానికి వ్యాయామం తప్పనిసరి అని హుజూర్ నగర్ సీఐ చరమందరాజు అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్ సంజయ్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ ను సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితానికి వ్యాయామం తప్పనిసరి అని ప్రతి ఒక్కరూ రోజు ఒక గంట అయిన వ్యాయామానికి సమయం కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, కర్షక హక్కుల సాధనకు పోరాటాలే మార్గం

-ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి




**హుజూర్ నగర్, జులై 9 (ప్రజా జ్యోతి):** దేశంలో కార్మిక, కర్షక హక్కుల సాధనకు పోరాటాలే మార్గమని, కర్షక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునే వరకు ఐక్య పోరాటం సాగించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి వివిధ ప్రజాసంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సమ్మె సందర్భంగా హుజూర్ నగర్లో ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్ టియు, బి ఆర్ ఎస్ కె వి సంఘాలు పట్టణంలోని ఎంపీడీవో ఆఫీసు నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం 8 గంటల పని విధానం కావాలని కార్మికులు అనేక పోరాటాలు సాగించారని, పోరాటాల ఫలితంగా అమలైన ఎనిమిది గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 12 గంటలకు మార్చేందుకు నాలుగు లేబర్ కోళ్ల తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు. మోడీ 11 సంవత్సరాల కాలంలో స్వతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడు లేని విధంగా అనేక దఫాలు దేశవ్యాప్తంగా సమ్మెలు, బందులు జరిగాయన్నారు. ఈపోరాటం పాలకుల తీరుకు నిదర్శనమన్నారు. ఇటీవల కాలంలో రైతాంగానికి సంబంధించిన మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఇతర పార్టీలు 14 నెలల సుదీర్ఘ పోరాటం చేశాయన్నారు. 750 మంది వరకు చనిపోయారని, చివరకు గతించడం లేక మోడీ ఆనల్ల చట్టాలను వెనక్కి పోరాటం తర్వాత అంత పెద్ద పోరాటం ఈ రైతాంగ పోరటమన్నారు. చట్టాలను వెనక్కి తీసుకున్న దొడ్డి దారిని అమలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. కార్మిక, కర్షక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలతో ముందుకు పోవాలన్నారు. మోడీ పాలన అంతవరకు, కార్మిక,కర్షక హక్కులు సాధించుకునేంతవరకు ఈ పోరాటాలు ఆగవన్నారు. ఈ సభలో శీలం శ్రీను, బెల్లంకొండ గురవయ్య, మేళ్లచెరువు ముక్కంటి, జడ శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈసభలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లావల రాములు, రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఫోటు లక్ష్మయ్య, బి ఆర్ ఎస్ కె వి అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఉస్తేల సృజన, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, బ్లాక్ ఐ ఎన్ టి యుసి నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, తంగేళ్ల వెంకటచంద్ర, గుండు వెంకటేశ్వర్లు, పోసనబోయిన హుస్సేన్, తురక వీరయ్య, శీలం వెంకన్న, వీరబాబు, పాశం రామరాజు, ఎలక సోమయ్య గౌడ్, ఎస్కే సైదా, ఇంటి తిరుపయ్య, చలిగంటి జానయ్య, చెవ్వాది సైదులు, రేపాకుల మురళి చిన్నం వీరమల్లు, తుమ్మ కొమ్మయోన, ఇందిరాల త్రివేణి, కాకి అజయ్, చంద్రం, కోటేశ్వరరావు, రేపాకుల వీరస్వామి, చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు, కొప్పెర లాలయ్య, సప్పిడి సావిత్రి, గడ్డం వెంకటమ్మ, శాంతరాజ్యం, చింతల వెంకటమ్మ, సుశీల, కుమారి, లక్ష్మయ్య, దేవకరణ, సైదులు, రేణుక, చింతకాయల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు తీరని ద్రోహం చేసిన కేంద్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు విడనాడాలి




**తుంగతుర్తి, జులై 9, (ప్రజా జ్యోతి):** కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాశి కార్మికులకు వ్యతిరేకంగా యజమానులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మికులకు తీరని ద్రోహం చేసిందని సిఐటియు, ఏఐటియుసి నాయకులు బుర్ర శ్రీనివాస్ గుగులోతు రాజారాం ధ్వజమెత్తారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏఐటీయూసీ. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు,ఏఐటీయూసీ నాయకులు బుర్ర శ్రీనివాస్, గుగులోతు రాజారాం మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు మద్దతునివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెనుకకు తీసుకోవాలని అన్నారు. 29 కార్మిక చట్టాల రద్దుచేసి నాలుగు లేబర్ కార్డులను ఏర్పాటు చేయడం వల్ల కార్మికుల యొక్క హక్కులను కాలు రాసినట్టేనని విమర్శించారు. జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలని కోరారు. స్కీం వర్కర్లకు నెలకు 26000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించాలని ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని అన్నారు. దేశాన్ని కాపాడే రాజ్యాంగాన్ని సవరించి హిందూ తత్వాన్ని పెంచే విధంగా బిజెపి కుట్రలు చేస్తుందని విమర్శించారు నిత్యావసర వస్తువుల ధరలను నివారించాలని దేశ సంపదను కొద్దిమంది కార్పొరేటర్లకు ఉపయోగపడే విధంగా కాకుండా ఈ దేశంలో ఉన్న 80 శాతం పేద మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడే విధంగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మాట్లాడుతూ... అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఇతర బాధ్యతలు అప్పగించరాదని అంగన్వాడీ గదులను నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పల్లా సుదర్శన్, ఏఐటిసి నాయకులు బొంకురి శ్యాంసుందర్, రామస్వామి, ఒరుగంటి అంతయ్య, గడ్డం ఎల్లయ్య, జాజుగాళ్ల ముత్తయ్య, మరియు ఏఐటీయూ అమాలి యూనియన్ నాయకులు బిల్డింగ్ వర్కర్స్ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.


## ఇందిరా మహిళ శక్తి సంబరాలు



**అనంతగిరి,జూలై 9( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని వివోఏలా ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ర్యాలీ నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం లక్ష్మి హాజరై మాట్లాడారు మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని, తద్వారా ఊరంతా బాగుంటుందన్నారు. ప్రభుత్వాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాలు తీసుకొచ్చిందన్నారు. ప్రతి ఒక్క మహిళ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆదాయాన్ని పెంపొందించే కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఊరురా నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అందిస్తున్న అన్ని పథకాలను మహిళల పేరు మీదనే ఇస్తోందని,మహిళల పేరుపై పథకాలు మంజూరు చేయడం ద్వారా అవి దుర్వినియోగం కాకుండా సద్వినియోగం అవుతాయన్నారు. మహిళా శక్తి సంబరాల యొక్క ఉద్దేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని ఏపిఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివోఏలు, ఓబి,వివోఓలు తదితరులు పాల్గొన్నారు.

## 14న చలో తిరుమలగిరి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వేలాదిగా తరలిరండి

మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్



**నాగారం జులై 09 ప్రజా జ్యోతి.** ఈనెల 14వ తేదీన తిరుమలగిరిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఒక పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ దశాబ్దికాలం పాటు కుంటుపడిన ఆహార భద్రత కార్డుల జారీ ప్రక్రియను ప్రజా ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే పునపరిశీలించి,అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామేలు సమన్వయ వేదిక ద్వారా రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారని తెలిపారు. 14వ తేదీన సాయంత్రం తిరుమలగిరి మండల తహశీల్దార్ కార్యాలయం దగ్గర సాయంత్రం 4 గంటలకు నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ప్రజా పాలనకు మార్గదర్శకులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు, మండల ప్రజలు అందరు సకాలములో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పథకాలలో పురోగతి తీసుకువచ్చేలా ఎంపీడీవోలు పనితీరును మెరుగుపరచుకోవాలి





**గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ద్వారా ఉపాధి హామీ పథకం కింద ప్రతి పాఠశాలలో సోక్ పిట్లు నిర్మించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలతో వివిధ అంశాలపై సమీక్ష**

**నల్గొండ జులై 09(ప్రజాజ్యోతి ప్రతినిధి):** అన్ని ప్రభుత్వ పథకాలలో పురోగతి తీసుకువచ్చేలా ఎంపీడీవోలు పనితీరును మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలతో వివిధ అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో అతిసారం, నీటి వల్ల సంక్రమించే వ్యాధులు పెరగకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత పూర్తిగా గ్రామపంచాయతీలదేనని, దీనిని ఒక సవాల్ గా తీసుకొని ఎక్కడ పారిశుద్ధ్య లోపం కారణంగా జబ్బులు రాకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ టాయిలెట్లు, ఇతర పనులకు సంబంధించి అంచనాలను నిర్దేశించిన సమయంలో సమర్పించడమే కాకుండా, పారదర్శకంగా సమర్పించాలని, ద్వారా ద్వారా ఉపాధి హామీ పథకం కింద ప్రతి పాఠశాలలో సోక్ పిట్లు నిర్మించాలని, దీనిద్వారా విద్యార్థుల్లో నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే ప్రతి పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో న్యూట్రి గార్డెన్ లను చేపట్టాలని, ఇందుకుగాను మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇంటింటికి మొక్కలు ఇచ్చే కార్యక్రమాన్ని మూడు, నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా సోక్ పిట్ల నిర్మాణం చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఇచ్చేందుకు అంచనాలు రూపొందించాలన్నారు. వనమహోత్సవం లో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఆగస్టు 15 నాటికి మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని, ఇందుకు గాను ఈ నెలాఖరులోపు గుంతలు తవ్వడాన్ని పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే ఉద్యాన తోటల పెంపకంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన 3 వేల ఎకరాల లక్ష్యానికి గాను, ఇప్పటివరకు 1237 ఎకరాలు మాత్రమే గుర్తించడం జరిగిందని, సన్న, చిన్నకారు రైతులు తోటలు పెంచుకునేలా గుర్తించి తక్కిన లక్ష్యాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్, ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పేమెంట్లు తదితరు అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు ,గృహ నిర్మాణ పిడి రాజకుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు హాజరయ్యారు.

# నిఖార్సైన కార్యకర్తలకే పదవులు

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్**




**హాలియా,జూలై9(ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన నిఖార్సైన కార్యకర్తలకే పదవులు వరిస్తాయని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ఇంచార్జ్ పొన్నం తరుణ్ గౌడ్ అన్నారు.బుధవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై.మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు స్థానిక ఎన్నికల్లో పదవులు అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షున్ని శాలువా కప్పి సన్మానించారు కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ గౌడ్,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు హరి ప్రసాద్ నాయక్,మేకల శ్రీకాంత్,జనరల్ సెక్రటరీలు నకిరేకంటి సైదులు మాదిగ,కమతం జగదీశ్వర్ రెడ్డి,ఆయితే గోని మధు,వసంత్ కుమార్,సందీప్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంగరాల జానయ్య,గుండెబోయిన వేణు గౌడ్,కరెడ్ల నరసింహ,కొత్త నాగరాజు,బొమ్ము సాయి నాయుడు,రేపాకుల సాయికుమార్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దెల భాను,ముడి పవన్,జవ్వాజి మహేష్,ఉదయ్ యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ కార్యనిర్వహక సమావేశం




**మునుగోడు:జులై, 09(,ప్రజాజ్యోతి) న్యూస్....**మునుగోడు మండలం కద్రలోనియువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లగొండ జిల్లా ఇన్చార్జి పొన్నం తరుణ్ గౌడ్ మరియు యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ యువత రాజకీయాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజ సేవలు చేయాలని కోరారు.యువజన కాంగ్రెస్ చేస్తున్నటువంటి కార్యక్రమాలు నేరుగా విత్ ఐవైసీ యాప్ లో అప్లోడ్ చేసి తగిన గుర్తింపు పొందగలరని చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు జాల మణికంఠ,యాదవ్, పబ్బు శేఖర్, దిలీప్,మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్**



**గరిడేపల్లి,జూలై 9,(ప్రజా జ్యోతి):** గ్రామాలలో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్ కోరారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని ఈ సమయంలో పశు వులకు వివిధ రకాల వ్యాధులు, ఇన్ఫెక్షన్లు సోకుతాయని తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకొని పశువుల యజమానులు వైద్య శిబిరాలకు పశువులను తీసుకొచ్చి వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని కోరారు. పశువులకు సోకిన వ్యాధులకు పశు వైద్యాధికారుల సలహాలు పాటించాలని కోరారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ ముఖ్ ను మార్కెట్ కమిటీ డైరెక్టర్ నందిపాటి కోటయ్య ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నట్టే జానకి రాములు, కటకం వేణు,నేలపట్ల వెంకటేశ్వర్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రఘుపతి రెడ్డి,ఎంఏ గని,పశు వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్ శ్రీనివాస్ రెడ్డి,నరేష్, జయసుధ,నవీన్ కుమార్, రవి,వెంకటేశ్వర్లు,నందిపాటి నరేష్,చిలుక పిచ్చయ్య, లక్ష్మణ్,ప్రశాంత్,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి.

**నాగారం జూలై 9 ప్రజా జ్యోతి.** కేంద్రంలో మూడవసారి అధికారం లోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సార్వత్రిక సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కార్మిక సంఘాల తో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కోతలు పెట్టిందన్నారు. సామాన్యులపై బారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడుదారులకు ఐదు వేల కోట్లు రాయితీ ప్రకటించింది అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలు పట్టించుకోలేదన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కార్మిక వర్గం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ వ్యవసాయ కార్మికుల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదన్నారు. వలసల నివారణ కోసం వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా



అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న ఏడాదికి పన్నెండు వేల రూపాయలు నేటికీ అమలు కాలేదు అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరిచి పదహారు రకాల నిత్యవసర వస్తువులను పేదలందరికీ అందించాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు వేలాదిగా పాల్గొనడం కార్మికుల ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ సిఐటీయు మండల నాయకులు గుడిపురి వెంకటేశ్వర్లు, భవన కార్మిక సంఘం నాయకులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వసూలు చేసిన గ్రంధాలయ సెస్ ఎప్పటికప్పుడు సంస్థ కు జమచేయాలి

అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

**నల్గొండ జూలై 09,(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజల నుండి ఇంటి పన్నుల్లో భాగంగా గ్రంథాలయ సెస్ కింద వసూలు చేసిన మొత్తాన్ని క్రమం తప్పకుండాఎప్పటికప్పుడు ప్రభుత్వ చలానా ద్వారా ఆ సంస్థ కు చెల్లించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులను ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్ లో గ్రంథాలయ సెస్ వసూలు, వినియోగంపైనిర్వహించిన సమీక్ష లో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు వసూలు చేసే ఆస్తిపన్ను కు సంస్థకు జమ చేయాల్సి ఉందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ సెస్ మొత్తాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం జమ చేయాలని ఆదేశించారు. దీని ద్వారా గ్రంధాలయాల అభివృద్ధికి కావాల్సిన పుస్తకాలు, భవనాల నిర్మాణం, విద్యుత్ బిల్లులు, వేతనాల



చెల్లింపు, తదితర అవసరాలకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ, జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఆడిట్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి హాజరయ్యారు.

# దేవరకొండ ఏఎస్పీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

సహకరించిన పార్వతి పుత్ర హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు...

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత..

దేవరకొండ ఏఎస్పీ మౌనిక



**దేవరకొండ,జూలై09 (ప్రజా జ్యోతి )** చందంపేట మండలం పోలేపల్లి స్టేజ్ వద్ద కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఏడు సీసీ కెమెరాలను దేవరకొండ సబ్ డివిజన్ ఎఎస్పీ మౌనిక ప్రారంభించారు. అనంతరంఎఎస్పీ మౌనిక మాట్లాడుతూ తరుచు దొంగతనాలు జరుగుతున్న కారణంగా ప్రతి ఏరియా లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అని సూచించారు. దొంగతనాలు జరిగినప్పుడు వాటిని చేదించడంలో సీసీ కెమెరాల ప్రముఖ్యత చాలా ఉంటుంది అని తెలిపారు.. సులభంగా గుర్తించడంలో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిండి సిఐ బీసన్న, మరియు చందంపేట ఎస్ఐ లోకేశ్, మరియు ఈ కార్యక్రమానికి పూర్తి బాధ్యత వహించిన పార్వతి పుత్ర హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు హరీష్ చారి , రవీందర్ రెడ్డి, మరియు సభ్యులు నరేష్, జనార్ధన్,అంజి గౌడ్ ,శ్రీను గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,మరియు సి సి కెమెరాలకు సహకరించిన వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటమ్మ ను పరామర్శించిన యువజన కాంగ్రెస్ నాయకులు



**మల్లేపల్లి, జూలై 09, (ప్రజాజ్యోతి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కంభంపాటి వెంకటమ్మ గారి తండ్రి నరందాసు మల్లయ్య గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు దశదినకర్మ సందర్భంగా నరందాసు మల్లయ్య గారి చిత్రపటాన్ని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించిన యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి శ్రీకాంత్, నియోజకవర్గ కార్యదర్శులు నాగరాజ్, అంబేద్కర్, శివ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా శిక్షకులకు సాట్స్ యూనిఫామ్స్ పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**నల్గొండ జూలై 09(ప్రజాజ్యోతి ప్రతినిధి):** డిస్ట్రిక్ స్పోర్ట్స్ అండ్ యూత్ ఆఫీసర్ ఎండి అక్బర్ అలీ ఆధ్వర్యంలో జిల్లా శిక్షకులకు సాట్స్ యూనిఫామ్ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో క్రీడలను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ రవీందర్, నల్గొండ బ్యాడ్మింటన్ కోచ్ ప్రకాష్ నారాయణ, మిర్యాలగూడ బ్యాడ్మింటన్ కోచ్ రామకృష్ణ, నల్గొండ హాకీ కోచ్ యావర్ పాల్గొన్నారు.

## అనాధగా చనిపోయాడు... ఆచూకీ తెలిస్తే చెప్పండి....!

ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వృద్ధుడు మృతి



**మిర్యాలగూడ, జూలై 09,(ప్రజాజ్యోతి):** నా అనే వాళ్ళు లేరు.... పైబడిన వృద్ధాప్యం... వెంటాడిన అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి... చికిత్స పొందుతూ...విగతజీవిగా పడి ఉన్నాడు...అతని ఆచూకీ తెలిస్తే చెప్పాలంటూ టూ టౌన్ పోలీసులు కోరుతున్నారు. అనారోగ్య సమస్యలతో పట్టణంలోని స్థానిక ఏరియా ఆసుపత్రికి వచ్చిన సుమారు 60 సంవత్సరాల వృద్ధుడు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. అతని జేబులో ఫోటో తప్ప వేరే ఏ వివరాలు లేకపోవడంతో, ఎవరూ రాక పోవడం తో ఆస్పత్రి మార్చరీ లో మృత దేహాన్ని భద్రపరిచారు. ఆసుపత్రి సిబ్బంది టూ టౌన్ పోలీసుల కు సమాచారం అందించడం తో అతని వివరాలు తెలిసినవారు టూటౌన్ సిఐ8712670150 నెంబర్కు సమాచారం అందజేయాలని కోరారు.

# ఎంపిటిసి పరిధి నుంచి గ్రామాలను తొలగించాలి

మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి కి వినతి

**చౌటుప్పల్, జూలై 9 ( ప్రజా జ్యోతి ):** దేవలమ్మ నాగారం ఎంపీటీసీ పరిధి నుంచి దామెర, చింతల గూడెం గ్రామాలను తొలగించాలనీ దేవలమ్మ నాగారం గ్రామస్తులు అన్నారు. ఈ మేరకు బుధవారం చౌటుప్పల్ మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి బి. విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న దామెర, చింతల గూడెం గ్రామాలను దేవలమ్మ నాగారం ఎంపీటీసీ పరిధిలో ఉండటం వల్ల పరిపాలనకు ఇబ్బంది జరుగుతుందని పేర్కొన్నారు. పరిపాలనకు సౌలభ్యంగా ఉండే గ్రామాలను దేవలమ్మ నాగారం ఎంపిటిసి పరిధిలో కలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వర్కాల మహేందర్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ సిలివేరు రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు జెనిగల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



# మంత్రి ఉత్తం దంపతులను విమర్శిస్తే ఖబర్దార్.

మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను.....



**నడిగూడెం, జూలై 9 ,ప్రజా జ్యోతి:** గంజాయి లిక్కర్, పేకాట, ల్యాండ్ సాండ్, మైన్స్ లో కమిషన్ వసులు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ది. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శీను. కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లంమల్ల యాదవ్ ఇటీవల నిర్వహించిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ పై ఇసుక, గంజాయి, లిక్కర్, పేకాట అడ్డగా మార్చిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేదంటే నియోజకవర్గంలో తిరగనివ్వమని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శీను బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే హయంలోనే ల్యాండ్, సాండ్,మైన్స్ గంజాయి, లిక్కర్ ఇతర మత్తు పదార్థాలకు కోదాడను అడ్డాగా మార్చిన ఘనత మాజీ ఎమ్మెల్యేకు దక్కుతుందని అన్నారు. ప్రతి పనిలో కమిషన్ల రూపంలో వసూలు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ది అన్నారు అభివృద్ధిలో కోదాడ, హుజూర్నగర్ అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్నాయని ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ కు ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదని హెచ్చరించారు. దేశంలో 21000 వేల కోట్లతో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని, 9000 కోట్ల రూపాయలతో తొమ్మిది రోజుల్లో రైతు భరోసా వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, 54 లక్షల ఇళ్లకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశంలో మొదటి సంవత్సర కాలంలో 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు వేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని , కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు.కమిషన్ల కోసం కక్కుర్తి పడే లక్ష కోట్లతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు కూలటానికి ప్రధాన కారణం టీఆర్ఎస్ పార్టీ అని రాష్ట్రానికి సర్వనాశనం చేసి మిగులు రాష్ట్రం గా వున్న తెలంగాణగా దివాలా తీయించి ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన ఘనత టీఆర్ఎస్ పార్టీది అని తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఔషధ మొక్కల పై అవగాహన

**హుజూర్ నగర్ జూలై 09 (ప్రజా జ్యోతి)** డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఔషధ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశ్రాంత డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీయుద్దీన్ సూచనల మేరకు ప్రతి పాఠశాలలో పచ్చదనంతో పాటు ఔషధ మొక్కల ఉపయోగాలు విద్యార్థులకు తెలియ పరిచయ క్రమంలో పాఠశాలలో ఔషధ మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, మెంటర్ టీచర్ జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాయురాలు శైలజ, సీజీఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్, సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కో ఆర్డినేటర్ కత్తి కోటయ్య, మరియు స్కూల్ ఎర్త్ లీడర్స్, యంగ్ ఎర్త్ లీడర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

-పురపాలక సంఘం కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి



**హుజూర్ నగర్, జూలై 9 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని హుజూర్నగర్ పురపాలక సంఘం కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు పురపాలక సంఘం వారి విధి విధానాలు రెవెన్యూ పారిశుద్ధ్యం ఇంజనీరింగ్ వివిధ అంశాలపై వక్తృత్వ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి బహుమతులు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ప్రభుత్వ కార్యాలయాల పనితీరు వాటి విధులు విధానాలు పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీను, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. అశోక్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు అందించాలి

-ఉద్యాన శాఖ జెడి బాబు



**మునగాల జూలై 9 (ప్రజా జ్యోతి):**-జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని ఉద్యాన శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి బాబు అన్నారు. మునగాల మండలం మాధవరం గ్రామం ఉన్న పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పెంచుతున్న ఆయిల్ పామ్ నర్సరీ ని సందర్శించారు. ఆయిల్ పామ్ నర్సరికీ ఎక్కడి నుండి మొలకలు తెచ్చారాని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలను, మెలుకువలు తదితర అంశాల పైన క్షుణం గా పరిశీలించారు. నాణ్యత లేని మొక్కలను గుర్తించి నర్సరీ లోనే కాల్చి వేయాలని చెప్పారు. రైతులకు ఆరోగ్యాకరమైన, నాణ్యమైన, మొక్కలను సరఫరా చేసినట్లు అయితే మంచి దిగుబడులు సాధిస్తారని అన్నారు. మొక్కల పెంపకంలో అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, సాంకేతిక ఉద్యాన అధికారి మహేష్, పతంజలి డిజిఎం యాదగిరి, మేనేజర్ జె హరీష్, నర్సరీ ఆఫీసర్ ప్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక , ప్రజావ్యతిరేక విధానాలు వీడనాడలి

మునగాల మండలంలో విజయవంతమైన సార్వత్రిక సమ్మె



**మునగాల,జులై 09(ప్రజాజ్యోతి):-** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక కర్షకులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిననాలుగు లేబర్ కోడ్లనుతక్షణమేఉపసంహరించుకొని 29కార్మిక చట్టాలను అమలు చేయాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలను అమలు కనీస వేతన చట్టంతో కార్మికుల పని భారం తగ్గించాలని డిమాండ్స్ తో బుధవారం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె మండలంలో విజయవంతం అయింది, సమ్మె పిలుపులో భాగంగా మండల కేంద్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఏఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం, ఆశ వర్కర్స్, మధ్యాహ్న భోజనం కార్మికులు, ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్, పెయింటర్స్ వర్కర్స్ యూనియన్, నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు కార్మికులు మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు, అనంతరం స్థానిక అండర్ పాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నందు నిర్వహించిన సభలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చి కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ. కార్మికులు 100 సంవత్సరాలు పోరాడి త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల కడుపు కొడుతూ కార్మిక వర్గాల హక్కులనుకాలరాస్తుందని, అన్ని రంగాలలో కార్మికులు కర్షకులు సంగటితమై బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు పరిచేంతవరకు పోరాడాలని అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, ఐజేయూ జిల్లా నాయకులు సిహెచ్ సీతారాం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాఘవరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, దేవరం శ్యామ్, ఐఎన్ టియుసి నాయకులు అబ్బాస్, రైతు సంఘం నాయకులు చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, షేక్ సైదా, దేవరం వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాయల నాగరాజు, మండవ శ్రీను, కార్మిక సంఘాల నాయకులు మైసయ్య గౌడ్, షేక్ దస్తగిరి, నాగరాజు, వాణి, భాగ్యలత, మంగమ్మ, ఖాజాబీ, గురమ్మ, నాగార్జున, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు దాటుతుండగా... రైల్ ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి

**మిర్యాలగూడ, జులై 09,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ బుధవారం తెల్లవారుజామున రైలు పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు రైల్వే ఎస్సై బి రామకృష్ణ తెలిపారు. ప్లాట్ ఫాం నెంబర్ 2 రైలు పట్టాలు దాటుతుండగా, రన్నింగ్ లో ఉన్న గూడ్స్ రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే చనిపోయింది. మృతురాలి వయసు సుమారు 40-45 ఉంటుందని, బ్లూ జాకెట్, ఆరంజ్ కలర్ చీర ధరించి ఉందని, ఎత్తు సుమారు 5.4 ఉండి తెలుపు రంగులో ఉందని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి రామకృష్ణ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.



## చందాపూర్ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.

**వనపర్తి** : వనపర్తి జిల్లా కేంద్రం నుంచి చందాపూర్ గ్రామానికి గల రోడ్డు నిర్మాణం కోసం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం భూమి పూజ చేశారుఓఖీఖీ నిధుల నుంచి 5 కోట్ల 75 లక్షల రూపాయలతో వ్యయం తో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణం పనులను నాణ్యవంతంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.వనపర్తి నియోజక వర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడతామని, వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటి లో సైతం రవాణా సౌకర్యార్థం రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కల్తీ కల్లు బాధితులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి

**హైదరాబాద్ :** కల్తీకల్లు తాగి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎంపీ ఈటల రాజేందర్, వద్దేపల్లి రాజేశ్వరరావు పరామర్శించారు. ఈటల మాట్లాడుతూ కూలిపని చేసుకొనే వారు. కల్తీకల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. 7 మంది గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 15 మంది నిమ్స్ లో ఉన్నారు. చాలామందివి కిడ్నీలు పాడయ్యాయి. ఒకరు ఇంటిదగ్గరే చనిపోగా, ఇద్దరు ఆసుపత్రుల్లో చనిపోయారని సమాచారం. బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి. కల్లు కల్తీ కాకుండా ప్రభుత్వం నియంత్రించాలి. దీనిని తాగేవారంతా పేదవారని అన్నారు.
కూలిపని చేసుకొనే వారు ఉపశమనం కోసం కొంతమంది కల్లు తాగే అలవాటు ఉంటుంది. కల్తీ కాకుండా నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముగ్గురు చనిపోయినారని సమాచారం.. ప్రభుత్వం కప్పి పుచ్చినా దాచినా ఇది దాగదు.

## ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం

గ్రామాల్లో కలియతిరిగి సమస్యలు తెలుసుకున్నా ఎమ్మెల్యే

వనమహోత్సవములో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**భూదాన్ పోచంపల్లి, జూలై 9(ప్రజాజ్యోతి)** ప్రజా ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటించి హెచ్ఎండిఏ , ఎంజిఎన్ఆర్ఇజిఎస్, సిఆర్ఆర్, ఎస్సిపి నిధులతో మంజూరైన పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని దేశముఖి గ్రామంలో హెచ్ఎండిఏ నిధుల ద్వారా 40 లక్షలు, సిఆర్ఆర్ ఎస్సిపి నిధులు 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డులకు, పిలాయిపల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 10లక్షల రూపాయలతో, ఎస్సీ ఎస్డీఫ్ 25లక్షల రూపాయలతో , ఎస్సీ కమ్యూనిటి హాల్ 5లక్షల రూపాయలతో, బిసి కమ్యూనిటి హాల్ 7.5లక్షల రూపాయలతో, హెచ్ఎండీఏ 65లక్షల రూపాయలతో మొత్తం 1 కోటి 12.5 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే జగత్ పల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 10లక్షల రూపాయలతో, ఎస్సీ ఎస్డీఫ్ 10లక్షల రూపాయలతో, రూపాయలు, పెద్దగూడెం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 10లక్షల రూపాయలతో, ఎస్సీ ఎస్డీఫ్ 5 లక్షల రూపాయలతో, గౌడ్ కమ్యూనిటి హాల్ కు 4 లక్షల రూపాయలతో, హెచ్ఎండీఏ 45 లక్షల రూపాయలతో, ఆర్డబ్ల్యూఎస్ 2.40 లక్షల రూపాయలతో మొత్తం 66.40 లక్షల రూపాయలు, పట్టణ కేంద్రంలోని 5వ వార్డ్ మహమ్మాయమ్మ కాలనీలో గల ప్రాథమిక పాఠశాల దగ్గర టియుఎఫ్ఐబిసి నిధులు రూ. 70.00 లక్షలతో పార్క్ నిర్మాణమునకు శంకుస్థాపన చేశారు. అలాగే వనమహోత్సవము కార్యక్రమంలో భాగంగా రాంనగర్ కాలనీలో గల ఆర్టీసీ బస్టాండ్ సమీపములో మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు పనులు వేగవేంతం చేస్తున్నామని అన్నారు. అదేవిదంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని సంరక్షించవలసిందిగా, పర్యావరణాన్ని పరిరక్షించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. భాస్కర్ రావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ డి.అంజన్ రెడ్డి, డీఎఫ్ఓ పద్మజా రాణి, పబ్లిక్ హెల్త్ డిఇ మనోహర, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, జిల్లా డిసిసి అధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, కోర్ కమిటీ నాయకులు పక్కిరు మల్లారెడ్డి ,పకీరు నర్సిరెడ్డి, భూపాల్ రెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, కొట్టం కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేణిగుంట్ల లాలయ్య , సురవి వెంకటేష్ గౌడ్, మర్రి రాజిరెడ్డి, మద్ది అంజిరెడ్డి కాంగ్రెస్ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

-రైతు, కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



**భూదాన్ పోచంపల్లి, జులై 09 (ప్రజాజ్యోతి)** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేశారు. బుధవారం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశ వ్యాపిత సమ్మెలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన వందలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి భువనగిరి చౌరస్తాలో రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించిన అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సింహా పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేసి నెలవారి కనీస పెన్షన్ రూ. 9 అందించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాలకు సామాజిక భద్రత కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, జాతీయ పెన్షన్ పథకం, ఏకీకృత పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని అన్నారు. బోనస్, ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపులకు సంబంధించిన పరిమితులన్నింటినీ తొలగించాలనీ, గ్రాట్యుటీ పరిమాణాన్ని పెంచాలని కోరారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలకు దరఖాస్తు చేసిన 45 రోజుల్లో రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలను నియంత్రించి ఆహారం, మందులు, వ్యవసాయ వనరులు, యంత్రాలు వంటి అత్యవసర వస్తువులపై జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలని, ఆహార భద్రతకు హామీ ఇచ్చి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పర్చాలని డిమాండ్ చేసినారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని అన్నారు. ఎరువులు , విద్యుత్ సబ్సిడీలపై రైతులకు చట్టపరమైన హామీ ఇవ్వాలని అన్నారు. సమగ్ర రుణ మాఫీ, పంట బీమా పథకాలు అమలు చేయాలని, చారిత్రిక రైతుల ఆందోళనను నిలిపివేసిన సమయంలో ఎస్కే ఎమ్కు కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసినారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో పెట్టాలని, అందరికీ ఉచిత విద్యా, వైద్యం, నీరు, గృహవసతి అందించాలని నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాద్ విష్ణు రైతు సంఘం నాయకులు పగిళ్ల లింగారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక జగన్ మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ అంజమ్మ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు స్వామి శంకర్ ఉపేందర్ అంగన్వాడి ఉద్యోగులు వసంత పారిజాత శోభ కవిత భవన నిర్మాణ సంఘం నాయకులు లింగయ్య నరేష్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు కొండమాడుగు సత్తయ్య ధనుంజయ ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి సిఐటి నాయకులు బుగ్గ లక్ష్మయ్య గూడూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన కార్మిక లోకం



**గరిడేపల్లి,జూలై 09(ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ఉద్యోగ,ప్రజా వ్యతిరేక విధానాలపై గరిడేపల్లి కార్మికలోకం భగ్గుమన్నది. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల సిపిఐ,సిపిఎం, ఎంఎల్,టీడీపీ పార్టీలతో పాటు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కార్మికులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ పెట్రో ఉత్పత్తుల ధరలను నియంత్రించాలని,కనీస వేతనాన్ని పెంచాలని,8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వరంగ ఆస్తుల విక్రయాలను మానుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని మోదీ సర్కారు అత్యంత ప్రమాదకర విధానాలతో కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని కార్మిక లోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నదన్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై దశలవారీ పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు,సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్, సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, అంగన్వాడీ,ఆయాలు,ఆశ కార్యకర్తలు,భవన నిర్మాణ కార్మికులు ,గ్రామపంచాయతీ వర్కర్లు, ప్రజాసంఘాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్స్, ఆయాల సమస్యలు పరిష్కరించాలని వినతి




**నాంపల్లి, జులై, 09 (ప్రజా జ్యోతి):**అంగన్వాడీ టీచర్స్, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆయాల పోస్ట్ ల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ అన్నారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ డి. వెంకట్ కు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన అంగన్వాడీ టీచర్లకు , ఆయాలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి .ప్రమాద బీమా రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు ,హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.18వేలు జీతం చెల్లించాలని, ప్రతినెల మొదటి వారంలో జీతాలు ఇవ్వాలన్నారు. మౌలిక వసతులతో కూడిన అంగన్వాడీ భవనాలను ప్రభుత్వం వెంటనే నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అట్లూరి శాంత కుమారి, యాదమ్మ, స్వరాజ్యం, ఇందిరా, స్వప్న, కవిత, ప్రసన్న, సునీత, సరస్వతి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## భలే చౌక బేరం... సగానికి కార్లు...

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో పాత పెట్రోల్, డీజిల్ వాహనాలపై ప్రభుత్వం పెట్టిన ఆంక్షల వల్ల సెకండ్ హ్యాండ్ కార్ల ధరలు భారీగా పడిపోయాయి. గత కొద్ది రోజుల్లో పాత కార్ల ధరలు 40 నుండి 50 శాతం వరకు తగ్గాయి. ఢిల్లీ ప్రభుత్వ నియమాలు, కోర్టు ఆదేశాల కారణంగా పాత వాహనాల అమ్మకాలపై చాలా ప్రభావం పడిందని అక్కడి వ్యాపారులు అంటున్నారు. రాజధానిలో సుమారు 60 లక్షల పాత వాహనాలు ఈ ఆంక్షల వల్ల తీవ్రంగా ప్రభావితం అయ్యాయని చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అనే పరిశ్రమ సంఘం పేర్కొంది. ఢిల్లీలో జూలై 1 నుంచి పాత వాహనాలపై నిషేధం అమల్లోకి రావాలి. అయితే, ఎయిర్ క్వాలిటీ మేనేజ్?మెంట్ కమిషన్, పర్యావరణ మంత్రి ఇచ్చిన లేఖ తర్వాత ఈ నిషేధాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఇది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఎందుకంటే ఎండ్ ఆఫ్ లైఫ్ వాహనాలపై నిషేధం పూర్తిగా రద్దు కాలేదు. ఈ నిర్ణయం తర్వాత కూడా సీజ్ చేసిన వాహనాల భవిష్యత్తుపై గందరగోళం కొనసాగుతోంది. ప్రభుత్వం కొద్దిగా ఊరటనిచ్చినా పాత వాహనాల యజమానులు, వ్యాపారులకు పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదు.ఢిల్లీలో నిబంధనల ప్రకారం.. 15 ఏళ్లు నిండిన పెట్రోల్ కార్లను, 10 ఏళ్లు నిండిన డీజిల్ కార్లను నడపడానికి అనుమతి లేదు. కోర్టు ఆదేశాల తర్వాత ఢిల్లీ ప్రభుత్వం ఈ పాత వాహనాలకు ఇంధనం పోయడంపై కూడా నిషేధం విధించింది. అంటే, జూలై 1 నుంచి ఈ వాహనాలు రోడ్లపైకి రాకూడదు. అయితే, వ్యాపారులు, సామాన్య ప్రజలు దీనిపై నిరసన వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఎయిర్ క్వాలిటీ మేనేజ్?మెంట్ కమిషన్ ను ఈ ఆంక్షలను తొలగించమని కోరింది.